

వనజకు మెలకువ వచ్చేసరికి బాగా పొద్దెక్కింది. అయినా బద్ధకం అనేది విడిచి పెట్టలేదు. ఇంకా నిద్రలోనే గడుపు అంటోంది మనసు. అయినా బలవంతంగా బద్ధకాన్ని వదిలించుకొని, వళ్ళు విరుచుకుని వనజ గభాల్న మంచం దిగింది. వనజ లేటుగా లేచినందుకు తనను తాను తిట్టుకొంది. అయినా, బాబు లేచి ఏడుస్తున్నాడు. ఏ మొఖం పెట్టుకున్నాడో ఏమో అనుకుంటూ గబగబా వంటింట్లోకి పరిగెత్తింది.

# అమ్మాలు పరికిణి

సత్తిరాజు సిస్టర్స్

తానో పెద్ద ఆరిందాలా పావని వడిలో వేసుకుని తమ్ముడిని, చెల్లెలిని చదివిస్తూంది' వనజ పెద్ద కూతురు కమల. కమలకి పట్టున పదేళ్ళు లేవు. అయినా తానెంతో పెద్దదానిలా మసలుతుంది. తమ్ముడిని, చెల్లెలిని ఆడిస్తుంది. లాలిస్తుంది. వాళ్ళచేత హెూం వర్కు చేయించడం తనతో సమానంగా స్కూలుకు వచ్చేట్లు చూడటం అన్ని బాధ్యతలు కమలవే. అమ్మని చూడగానే ఆకలిమాట తలపుకొచ్చింది. "అమ్మ కాఫీ ఇచ్చెయ్యవే తొందరగా, ఎంత పొద్దున్నే లేచిపోయానో, చెల్లి తెగ ఏడుస్తుంది. నువ్వేమో బాగా నిద్రపోతున్నావు. వీళ్ళిద్దరు మంచం మీదనే పోట్లాట మొదలుపెట్టారు. ఇంక నిద్రపోతే లాభం లేదని లేచిపోయా". కూతురు అలా చెప్తుంటే వనజకు ఏదోలా అనిపించింది.

ముఖం కడుగుకొని స్టవ్ అంటించింది. ఫిల్టరు వేద్దామని అలమరు తెరచిన వనజకి చటుక్కున గుర్తొచ్చింది. కాఫీపొడి అయిపోయిన సంగతి. ఉసూరని నిట్టూర్చింది. వేసవి కాలపు వడగాలి ఆమె నిట్టూర్పుకు తోబుట్టువులా వంటింటి కిటికీలోంచి దూసుకు వచ్చింది. "అయ్యో! కమల కాఫీ తొందరగా ఇమ్మంది. ఇందాకటి నుంచి చంటిదాన్ని సముదాయిస్తూ, అరుణ, బాబుని చదివిస్తూ కూర్చుంది. ఎంత ఆకలేస్తుందో? దాన్నే పక్కింటికి పంపి అప్పు తెమ్మని చెప్పాలి." అలా అనుకుంటూనే ఆ పని చేసింది. కాఫీ తాగి స్నానం చేసి వంటింట్లోకి వచ్చింది కమల. అప్పటికే వనజ వంట ప్రయత్నంలో ఉంది. "అమ్మా నీకేమయినా సాయం చేసేదా? చదువుకోనా?" అంది.

ఇప్పుడేమీ వద్దులే కావాలంటే పిలుస్తాగాని, చదువుకో. కమల బుగ్గ చిదిమి ముద్దుపెట్టింది. వరండాలో ఆడుకుంటున్న అరుణ, బాబు, రామారావు రాగానే 'నాన్నా' అంటూ వీధిలోకి పరిగెత్తారు. లెక్కల పుస్తకం తీసుకోబోతున్న కమల కూడ తండ్రికి ఎదురెళ్ళింది. పిల్లలందరినీ ఆప్యాయంగా దగ్గరికి తీసుకుంటూ మీ అందరికీ మంచి, మంచి బహుమతులు తెచ్చేనర్రా. పదండి, పదండి ఇంట్లోకి వెడదాం అన్నాడు. "నాకేమి తెచ్చేవు? ఏది నాది? ముందిచ్చెయ్యి" అరుణ, బాబు గొడవ చెయ్యసాగేరు. "నాకు నాన్నారు ఏమి తీసుకొచ్చారో! పట్టుపరికిణీయే అయ్యుంటుంది. భలే భలే అదే అయితే బాగుణ్ణు. తను పైకి నాకిచ్చెయ్యి అనకపోయినా తనకే నాన్న ఇచ్చేస్తే బాగుండును, అనుకుంది కమల. పెట్టె తెరిచి ముందుగా కమల చేతిలోకే ఓ పేకెట్ ఉంచాడు రామారావు. బాబు ఎన్నాళ్ళుగానో అడుగుతున్న రైలు ఇంజను బొమ్మ, అరుణ చేతిలో మెరిసిపోతున్న ఒక రబ్బరు బొమ్మ పాపాయి ఒకేసారి పెట్టడంతో ఎగిరి గంతులు వేసేస్తూ తల్లికి చూపాలన్న ఆనందంతో వంటింట్లోకి పరిగెత్తారు.

"బాగున్నాయర్రా. చూసేగా, ఇక వెళ్ళి ఆడుకోండి". ప్రయాణ బడలికతో ఉన్న భర్తకి పిల్లల గొడవ చిరాకు కలిగిస్తుందని అలా అంది. స్నేహితులకి చూపించాలన్న ఆరాటంతో చెట్టాపట్టాలు వేసుకొని పక్కింటికి పరుగుతీశారు. ముఖం కడుక్కొని వంటింట్లోకి వచ్చాడు రామారావు. నెమ్మదిగా ఊగుతుంది ఉయ్యాల. ఆ ఉయ్యాలలోనే కాళ్ళు చేతులు విసురుకుంటూ పాపాయి కేరింతలు కొడుతోంది. ఒంగి పసిబుగ్గలు ముద్దుపెట్టుకున్నాడు. దాని ముద్దులు తరవాత కాని ముందు కాఫీ తాగండి కాఫీ గ్లాసు భర్తకి అందించింది వనజ. ఆమెను అలానే చూస్తుండిపోయాడు రామారావు. మీఅందరినీ చూసి ఎన్నాళ్ళో అయినట్లుంది వనజ. కాస్త ఆఫీసుపని వత్తిడి తగ్గితే చాలు నువ్వూ పిల్లలే కళ్ళలో. గలగలా నవ్వింది వనజ. ఒక్క పదిరోజులకే మా కోసం బెంగ పెటుకున్నారా ఏమిటి? అంటూ ఉయ్యాలలోని పావని చేతులలోకి తీసుకుంది.

చూడవే, చిట్టీ మీ నాన్న మనకోసం బెంగపెట్టుకున్నారట. వాళ్ళందరికీ అన్నీ తెచ్చారు. కానీ నీను, నాకు ఏం తీసుకొచ్చారో అడుగు." రామారావు ముఖం చిన్నబోయింది. "సారీ! వనజ నీ కోసం ఏమి తేలేకపోయేను. దీనికి గౌను తీసుకురావడానికి కూడా...."

"ఛ! ఊరుకోండి, ఏదో గమ్మత్తుగా అంటే.. భర్త పెదాలకి చెయ్యి అడ్డం పెట్టింది. కమల నాన్న తెచ్చిన కానుకని చూసి మురిసిపోతూనే ఉంది. తనకెంత మంచి పరికిణీ తెచ్చేరు నాన్నారు ఎప్పటి నుంచో తన కిలాటిది కట్టుకుంటే బాగుండును అని ఉంది. అబ్బ? ఇవాళ తీసుకొచ్చేశారు నాన్నారు. ఈ పరికిణి టైలర్‌చేత బాగా కుట్టించుకోవాలి. ఎప్పుడు చిరిగిపోకుండా జాగ్రత్తగా దాచుకోవాలి. అసలిది ఎప్పుడూ మాసిపోనే కూడదు. ఆ చిన్నారికి ఆ పట్టు పరికిణీయే సర్వస్వం అయింది. ఆ పసిమనస్సు పసిడి ఊహల రెక్కలు తొడుగుకొని ఆనందాకసంలో విహరిస్తోంది. స్కూలు పాఠాలు ఏమీ తలపుకి రావడం లేదు. అపురూపంగా ఆ పరికిణీ గుడ్డని అరచేతులలో పెట్టుకొని సుతారంగా మునివేళ్ళతో తాకుతుంది. ఎంతమెత్తగా ఉందో. ఇది తనదే. పెదవులకు తాకకుండానే గాల్లో దాన్ని ఓ ముద్దు పెట్టుకుంది. మడత విప్పి ఒంటికి చుట్టుకుంది. ఎంతసేపటి నుంచో చాటుగా కూతురిని గమనిస్తున్న వనజ, రామారావు ఒకేసారి నవ్వేశారు. "అమ్మలూ! నీ పరికిణీ నాకు చూపించవా ఏమిటి? నాన్నారు తెచ్చారని కూడ చెప్పకుండానే తెగ సంతోషపడి పోతున్నావు?" "అవునమ్మా! చూడు చూడు? ఇది ఎంత బాగుందో కదూ? నిదానించి చూసేక వనజ కళ్ళు, జిగేల్ మన్నాయి. "అబ్బో? శ్రీవారికి బట్టల సెలక్షన్ బాగానే చేతనగునే? కూతురి చేతులలోని పరికిణీ బట్ట తీసుకుంది. ముదురు నీలం మీద బంగారు రంగు అంచు జాకెట్ పీస్ కూడా చాలా బాగుంది. చేతులకి చక్కని అంచు. ఇది టైలర్‌కి ఇవ్వకూడదు. తీరిక చేసుకుని తనే కుట్టాలి. అసలే బంగారు బొమ్మలాంటి అమ్మలుకి నిజంగానే ఈ పరికిణీ చెప్పలేనంత బాగుంటుంది. నలగకుండా మడత పెట్టి, బీరువాలో పెట్టేసింది.

ఇంటికి కావలసిన సరుకుల లిస్ట్ ఆ సాయంత్రం భర్తకు అందిస్తే "అతడు ఇవన్నీ ఇప్పుడే కావాలా వనజ" అన్నప్పుడు స్ఫురణకు వచ్చింది. ఆ అందాల పట్టుపరికిణి ఖరీదు ఎంతో అడగాలని.

"అన్నీ ఒకేసారి అక్కరలేదండీ! కాఫీ పొడి, కందిపప్పు, పాలడబ్బా మాత్రం చాలు. మిగిలిన సరుకులు ఓ వారం దాటేక తెచ్చుకున్నా ఫరవాలేదు. అది సరే కానీ అమ్మలుకు తెచ్చిన పరికిణీ ఎంతయిందండీ?" అంది. "మూడు వందలు" అన్నాడు. ఉలిక్కి పడింది వనజ!


"అంత ఖరీదు పెట్టి ఎందుకు తీసుకున్నారండీ?"

భార్య కళ్ళలోకి సూటిగా చూస్తూ", అయితే నేను పొరపాటు చేసేనంటావా?" అడిగాడు.

"అలా అని కాదు మన బోటి సామాన్యులు ఇలాంటివి కొనుక్కోవడం తరవాత సర్దుకోవడం కష్టం కదా" అని అన్నాను.

"మనం డబ్బు చూసుకోవాలిగా" నెమ్మదిగా అంది.

"చూడు వనజా! దానికి ఊహ తెలియక ముందు అమ్మలుకి పట్టు పరికిణి కుట్టించాలని నువ్వు సరదా పడ్డావు. అది పెద్దయ్యాక ఆ సరదా ఇద్దరిదవంతైంది. అక్కడ ప్రతి షాపులోను ఇలాంటి పరికిణీలు తళతళ మెరిసిపోతుంటే కొనేసి అమాంతం మీ ఇద్దరి ముచ్చట తీర్చెయ్యాలి అనిపించింది. వెనకాడకుండా కొనేశాను. అయినా ఈ ఇబ్బందులు ఎప్పుడు ఉండేవేలే. అమ్మలుకి అది అడిగిన ఆట వస్తువులు కూడా కొనడం పడలేదు. తరువాత అందరూ చిన్నవాళ్ళు అవటంతో దాన్ని ఎంతో ఎదిగిపోయినట్లు చూస్తున్నాం"




"రాత్రి తెల్లవారులూ ప్రయాణం చేసి వచ్చి ఇప్పుడు ఆఫీసుకి వెళ్ళకపోతే ఏమండీ?" అని భర్తను అడిగింది భార్య.

"ఆఫీసులో అయితే హాయిగా రెస్టు తీసుకోవచ్చుని!" ఠక్కున సమాధానం చెప్పాడు ప్రభుత్వోద్యోగి అయిన సదరు భర్త.

శ్రీహరికోట వల్లేటి

"చూడు పగలంతా ఆ పరికిణీ చూసుకొని ఎంత సంబరపడిందో. అసలు చేతులలోంచి వదిలిందా పిచ్చి అమ్మలు"! భర్త మాటలలోని వాస్తవం గుర్తించి మరేం మాట్లాడలేకపోయింది.

"అమ్మా ఆంటీ వచ్చారు. నా పరికిణీ ఆంటీకి చూపిస్తా' ఇవ్వవూ గోముగా తన దగ్గరికి వచ్చి అడిగింది కమల.

"ఈ ఇవ్వడం దాచడంతో సరిపోయేట్టుందే నావని. నువ్వా నీ సంబడం బీరువా తెరచి కొత్త పరికిణీ బట్ట బయటకి తీసింది.

"ఇదిగో ఆంటీ! నాన్నగారు తెచ్చేరు. ఎంత బాగుందో కదూ" ఆనందంగా సురేఖకు చూపించింది.

"చాలా బాగుందమ్మా.

"ఎంతైంది వనజ?"

"మూడు వందలట."

"అంతేనా అయితే చాలా చాలా బాగుంది. అమ్మలూ మంచి ఛాన్స్ కొట్టేశావు" అని దానిని కమల చేతిలో పెట్టేసింది సురేఖ.

"పొరపాటు చేశావే" మా అమ్మాయికీ ఒకటి తెప్పించవలసింది. తక్షణం డబ్బిచ్చేద్దును. ఆదివారం మా అమ్మాయి డాన్స్ ప్రోగ్రాం కూడా. ఇలాంటి పరికిణీ అయితే ఎంత బాగుండునో స్నేహితురాలి వైపు తిరిగి అంది.


కమల అప్రయత్నంగా తన పరికిణీ గట్టిగా పట్టేసుకొంది, ఏమైపోతుందో అన్నట్లు అతి జాగ్రత్తగా బీరువాలో పెట్టేసుకొంది.

వంటింటి వసంతా ముగించేసి మంచం మీద వాలింది వనజ. కమలకి ఈ రోజూ పరికిణీ కుట్టేయాలి రెండు మూడు రోజులుగా మాటిమాటికి అడుగుతోంది పిచ్చిపిల్ల! నిన్న ప్రామిస్ అంటూ ముద్దు పెట్టుకోబోతే "నీకేమి వీలువడదు బోలెడన్ని పన్లు, నాన్న గారికి చెప్పి టైలర్‌కిస్తా" అని బుంగమూతి పెట్టింది.

వనజ దిగ్గున లేచింది. కుట్టడానికని పరికిణీ మిషన్ మీద పెట్టింది. ఉన్నట్టుండి చంటిపాప ఏడ్పు లంకించుకుంది. విసుక్కుంటూనే పాపని తీసుకుంది. ఆమెలోని మాతృ హృదయం ఒక్కసారి అదిరిపడింది. "ఏమిటిది మధ్యాహ్నం పాలుపట్టి పడుకోబెట్టినపుడు మామూలుగా ఉన్న దాని ఒళ్ళు ఎందుకిలా మరిగిపోయింది. వనజలో విసుగు మాయమయిపోయింది.

ప్రేమతో పావని భుజాన వేసుకొని, ఊరుకో నా చిట్టితల్లీ! ఏడవకే బంగారు తల్లీ! సముదాయిస్తూ జోకొట్టింది.

రెండు రోజులైనా పాపాయి జ్వరం తగ్గలేదు. వనజకి ఏ పని చేయటానికి పాలుపోవడం లేదు. జ్వరంతో చంటిది చెయ్యి దిగకపోవడం వల్ల వంటపని చేసుకోలేక ఆరోజు కమలని స్కూలు మాన్పించేసింది.



నేను ఏనుగులా ఉన్నానా? నీకెంత పొగరు? కోపంగా అంది సూర్యకాంతం

అబ్బే పొరపాటున అలా వచ్చిందండి అసలు ఆ ఏనుగే మీలా ఉంది ఏదో అటుదిటుగా చెప్పానంతే.

తొత్తరమూడి లతశ్రీ

అమ్మలూ, చెల్లిని ఎత్తుకోవే నాన్నగారికి వడ్డించివస్తా చంటిపావని కమలకి అందించింది.

"పావకి ఎలా ఉంది వనజా?" కంచం ముందు కూర్చుంటూ అడిగాడు రామారావు.

"ఏమిటోనండీ అసలు జ్వరం తగ్గలేదు. ఇదేం కొంప ముంచే జ్వరమో ఏమో భయంగా ఉందినాకు."

భార్య అలా అంటూంటే భోజనం సయించలేదు రామారావుకి. రామారావుకీ లోలోపల భయంగానే ఉంది. కూతురుకి ఏమవుతుందోనని. పెద్ద డాక్టరుకి చూపించి మందులు కొనడానికి వంద రూపాయిలైనా కావాలి. బెంగుళూరు క్యాంపుకి డబ్బు అంతా ఖర్చు చేశాడు. అప్పటికీ నిన్నటి నుండి తెలిసిన వాళ్ళందరి దగ్గిరా చేబదులుకి ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

"సాయంత్రం పావని డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్లామండి".

భార్య మాటలకి ఉలిక్కిపడ్డాడు. వనజా! నువ్వేవని చేయగలవా?

ఏమిటన్నట్లు చూసింది. "మీ ఫ్రెండ్స్ ఎవరి దగ్గరైనా ఓ వంద అప్పు తీసుకు రాగలవా?

తప్పకుండా అనలేక మౌనంగా ఊరుకుంది.

"సరేలే నువ్వు ట్రై చెయ్యి. ఎలాగోలా పావని తీసుకు వెళ్దాంలే" ఆఫీసుకు వెళ్ళిపోతూ భార్యతో అన్నాడు.

"అశ్రద్ధ చేయడం మంచిది కాదండీ. దీనికి పోలియో డ్రాప్స్ వేయించడానికి కూడా కుదరలేదు మనకి. అందుకనే నాకు మరీ ఆందోళనగా ఉంది. అప్పు దొరికితే బాగుండును, వనజ కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరిగాయి. చెల్లిని ఎత్తుకొని అటు, ఇటు తిప్పుతున్న కమల అమ్మనాన్నల సంభాషణ వింది. తల్లి కళ్ళల్లో నీళ్ళు చూసి ఆ చిన్నారి కళ్ళలోకి నీళ్ళు వచ్చాయి.

"అమ్మలూ", తల్లి పిలుపుతో జారిపోతున్న చెల్లిని నెమ్మదిగా అదిమి పట్టుకుంది. గౌనుతో కళ్ళు గభాలున తుడిచేసుకుంది. అమాయకంగా తల్లి దగ్గరికి వెళ్ళి నిలుచుంది. వనజ కమల చేతిలో పసిదాన్ని అందుకొని, మాలతి టీచర్ దగ్గరికి వెళ్ళి మా అమ్మ ఓ వందరూపాయిలు బదులు ఇమ్మందని అడుగమ్మా!" అంది. ఆశగా పరిగెత్తిన కమల నిరాశగా అడుగులో అడుగేసుకుంటూ తిరిగి వచ్చింది.

అమ్మ చెల్లిని ఎత్తుకుని దిగాలుగా కూర్చుంది. కమల చిన్నారి మనసులో ఓ పెద్ద ఆలోచన.

అంతే! తన పరికిణీ నలగకుండా ఓ కాగితం కవరులో పెట్టింది. సురేఖ ఇచ్చిన మూడు వందలు ప్రాణ ప్రదంగా చేతుల్లో పట్టుకొచ్చింది.

చెల్లి కేర్‌కేర్‌న ఏడుస్తూంది. అమ్మ ఎంత ఊరుకోబెట్టినా ఊరుకోవడంలేదు.

చిట్టి చెల్లీ "ఇంక జ్వరం తగ్గిపోతుందిలే నీకు. నేను నా పరికిణీ ఇచ్చేసి నీకోసం బోలెడు డబ్బులు తెచ్చాను. డాక్టరుగారు చూసి మందులు ఇస్తారు. చప్పున నీ జ్వరం తగ్గిపోతుంది. నువ్వు మళ్ళీ హాయిగా ఆడుకుంటావు. కమల లేత మనసు ఆ పసిపాపతో మూగబాసలు ఆడుతోంది.

వనజ అతి కష్టం మీద పాపాయిని నిదుర పుచ్చి ఉయ్యాలలో వేసింది. నెమ్మదిగా కమల తల్లి దగ్గరికి వచ్చి డబ్బు చేతిలో పెట్టింది. వనజ ఆశ్చర్యంలోంచి తేరుకొనే లోపే విషయం చెప్పేసింది. వనజ దుఃఖం పట్టలేకపోయింది. వెక్కి వెక్కి ఏడ్వసాగింది. డబ్బు తను తేగలిగినందుకు అమ్మ ఎంతో సంతోషిస్తుందనుకుంటే ఇలా ఏడుస్తుందేవిటి?


"నాకు పరికిణీ లేకపోతే పోయింది. చెల్లికి జ్వరం తగ్గిపోతుంది కదమ్మా". తల్లి కళ్ళు తన రెండు చేతులతో తుడిచేస్తూ అంది.

రామారావు రాగానే అప్పు పుట్టలేదని అతని ముఖ కవళికల్నిబట్టి తెలుసుకుంది.

"నేను కూడా ఎక్కడా బదులు తేలేకపోయానండీ. మీరు తెచ్చిన పరికిణీ బట్ట సురేఖకి ఇచ్చేసి తనంత తానే డబ్బు తీసుకొచ్చింది అమ్మలు" అంది.

ఆ మాటతో షాక్‌లా తగిలింది రామారావుకి.

చూసి సంబరపడటమే దాని వంతైందన్నమాట. నేను దానికి అందించిన ఆనందం వర్షించని మేఘంలా మురిపించి వెళ్ళిపోయింది, నిట్టూర్చాడు రామారావు.



"ఈరోజు స్కూలుకు లేటుగా వస్తున్నావ్. మీ నాన్నగారితో చెప్తాను" భయపెట్టింది మేడమ్.

"మా నాన్నగారు కూడా అంతేనండి, రోజూ ఆఫీసుకు లేటుగా వెళతారు" చెప్పాడు గడుగ్గాయి.

అమలాపురం వచ్చిగోళ్ళ సుధ

అమ్మలు చెల్లిని వాత్సల్యంగా చూసుకుంటూ ఉంటే రామారావు బరువెక్కిన హృదయంతో అమ్మల్ని చూస్తూ ఉన్నాడు. అది కావాలి ఇది కావాలని తల్లిదండ్రుల్ని వేధించే పిల్లల్లా కాకుండా తన కూతురు ఎంతో ఉన్నతంగా కనిపించింది.